ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

గురువారం, మార్చి 12, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం–1, నంబరు–4,

**THURSDAY, THE 12th DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 1, NO.4,**

*****

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
**గురువారం, మార్చి 12, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – వాయిదా తీర్మానం
(2) ప్రశ్నోత్తరాలు
(3) సభా సమక్షంలో ఉంచే పత్రం
(4) 2015–16 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ– వ్యయ పట్టిక సమర్పణ

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
**THURSDAY, THE 12th DAY OF MARCH, 2015.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 a.m.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) **వాయిదా తీర్మానం ః**

MR. CHAIRMAN: Today, I have received one Adjournment Motion.

The Adjournment Motion given notice of by Sri Yandapalli Srinivasulu Reddy, with regard to allowing of Midday meals payment, has been disallowed.

SRI YANDAPALI SRINIVASULU REDDY: (పట్టభద్రుల నియోజక వర్గం – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) Thank you Sir.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ ః డిస్ ఎలౌ అంటే థాంక్యూ అని అంటున్నారు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ః అధ్యక్షా, ఇది చాలా కీలకమైన అంశం. గత ఏడెనిమిది నెలలుగా బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ఈ పథకం నుంచి డ్రాప్ అయ్యారు. కొంతమంది ఉపాధ్యాయులే పేమెంట్ చేస్తున్నారు.

డా. ఎం. గేయానంద్ ః (ఉపాధ్యాయ నియోజక వర్గం – కడప, కర్నూలు, అనంతపురం) వాళ్లు వాళ్ల తాళిబొట్లు అమ్ముకొని పిల్లలకు భోజనం పెడుతున్నారు. అప్పులు తీసుకువచ్చి పెడుతున్నారు. దాని మీద ఒక చిన్న సెషన్ పెట్టినా మంచిదే.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY: (శాసనసభ నియోజక వర్గం) We have to discuss on this subject.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, దాని మీద చిన్న సెషన్ పెట్టినా బాగుంటుంది.

MR. CHAIRMAN: I request the Civil Supplies Minister to take up the matter before the Government.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, తరువాత దాని మీద షార్ట్ డిస్కషన్‌కు అనుమతిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బిల్లుల పేమెంట్ విషయమై తరువాత బడ్జెట్ మీద డిస్కషన్ ఉంది కదా. దానిలో మాట్లాడవచ్చు..

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ః అధ్యక్షా, గత ఏడెనిమి నెలల నుండి బిల్లులు చెల్లించడం లేదు. కొన్ని స్కూల్సులో drop కూడా అయ్యారు. కొంతమంది తమ గౌరవాన్ని నిలబెట్టుకోవడం

కోసం వాళ్ల వస్తువులను తాకట్టు పెట్టి అప్పులు తీసుకువచ్చి మధ్యాహ్న భోజనం పెడుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఉందని మంత్రి గారికి కూడా తెలుసు. బడ్జెట్ కూడా కేవలం రూ.100కోట్లు మాత్రమే.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, ఇది చాలా కీలకమైన అంశం. షార్ట్ డిస్కషన్‌కు అనుమతించండి. వేల మంది పేద పిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఇది ముఖ్యమైన అంశమైనప్పటికి, షార్ట్ డిస్కషన్ క్రింద మీరు నోటీసు ఇవ్వలేదు కదా.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, crucial matter కాబట్టి మీరు నిర్ణయం తీసుకోవచ్చు.

MR. CHAIRMAN: Okay, let us see. Dr. Gayanand, I think you are not satisfied.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, మీరు ఎలా చెబితే, అలా.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, చాలా బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఉదయాన టిఫిన్ కూడా చేయకుండా అలాగే వస్తారు. మధ్యాహ్న భోజనం లేక వారు చాలా ఇబ్బంది పడుతున్నారు.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGA REDDY : Sir, if the Members feel that is an important matter, then immediately after completion of the Question Hour, we will have a short discussion on the subject.

మిస్టర్ ఛైర్మన్ : దీనిలో డిస్కషన్ ఏముంటుంది. The Minister should make an arrangement, that's all. I direct the concerned Minister to make a statement on that. Mr. Srinivasula Reddy, the House can ask the concerned Minister to make a Statement on this. What else do you want? Let the Statement come before the House.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, మంత్రి గారు చెప్పలేకపోయినా, Government can always act.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, గౌరవనీయ సివిల్ సప్లైస్ మంత్రి గారు సభలో ఉన్నారు కాబట్టి వెంటనే బిల్లులు చెల్లించమని మీరు ఒక మాట చెబితే సరిపోతుంది.

(అంతరాయం)

శ్రీమతి పమిడి శమంతకమణి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, దానికి అలాటెడ్ బడ్జెట్ ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః శమంతకమణి గారు... వాళ్లు అంటారు. వాళ్లు అనగానే అయిపోతుందా? There is a due procedure. They will examine and find out the real facts. Then the Government will take necessary steps in arranging Midday meals for them without fail. I am directing the Government to come with a statement and what else do you want?

SRI Y. SRINIVASULU REDDY: They are only giving the Statement.

మిస్టర్ ఛైర్మన్ ః స్టేట్‌మెంట్ అంటే అన్నీ ఉంటాయి. Let the statement come before the House by the Government.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం స్టేట్‌మెంట్ చేస్తుందా?

మిస్టర్ ఛైర్మన్ ః గేయానంద్ గారూ.. ఇన్ని రోజులు wait చేశారు. సెషన్ మొదలై వారం రోజులు కూడా కాలేదు.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి ః అధ్యక్షా, దీని గురించి లాస్ట్ సెషన్‌లో కూడా అడిగాము.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః (శాసనసభ నియోజక వర్గం) ఎస్ఎన్‌క్యూ క్రింద అడ్మిట్ చేయండి. డెసిషన్ వస్తుంది.

MR. CHAIRMAN ః More than that I am asking the Government to come with a statement. What else do you want?

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, ఉగాది పండుగ కూడా వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ ః స్టేట్‌మెంట్ అయితే రెండు రోజుల్లో వస్తుంది. ఎస్ఎన్‌క్యూ క్రింద అయితే 10 రోజులు పడుతుంది. You don't know the procedure. మీ ఇష్ట ప్రకారమే ఎస్ఎన్‌క్యూ క్రింద పోస్ట్ చేస్తాను.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, మీకు అన్ని విషయాలు తెలుసు. మీరు ఎట్లా బాగుంటుందనుకుంటే అలాగే చేయండి.

MR. CHAIRMAN: Dr. Gayanand you come with your written Question by way of SNQ. Nobody has given SNQ. Tomorrow, you come with SNQ, then I will allow it and send it. ఎస్ఎన్‌క్యూ అంటే ప్రొసీజర్ ప్రకారం పోవాలి. మీరు నోటీసు ఈ రోజు ఇస్తే రేపు ప్రాసెస్ చేస్తాను. ఎల్లుండి ప్రభుత్వానికి వెళుతుంది. వాళ్లు 10 రోజులు సమయం అడుగుతారు. సెషన్ చివరి రోజున సమాధానం వస్తుంది. You do not want a statement. You are a Senior Member in the House. I don't know. Now, Question Hour.

(2) **ప్రశ్నోత్తరాలు ః**

**బి.పి.ఎల్ కార్డు దారులకు నిత్యావసర వస్తువులు**

ప్రశ్న నెం.8029 ( 31 )
శ్రీ బి. చెంగల్ రాయుడు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాలశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వం సబ్సిడీ ధరలపై బిపిఎల్ కార్డుదారులకు నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) గత మూడు నెలలకు పామాయిల్, పప్పులు సరఫరా చేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

గౌరవనీయులైన ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీతమ్మ)ః

అ) అవునండీ. ప్రభుత్వం సబ్సిడీ రేట్లపై బిపిఎల్ కార్డుదారులకు బియ్యం, గోధుమలు, చక్కెర, కిరోసిన్‌ను సరఫరా చేస్తున్నది.

ఆ) ప్రస్తుతం బిపిఎల్ కార్డుదారులకు ఈ క్రింది సరుకులను సరఫరా చేయడమవుతున్నది

| సరుకు | | ధర |
|---|---|---|
| బియ్యం | ః | ఒక్కొక్క కుటుంబానికి గరిష్టంగా 20 కిలోలకు లోబడి కిలో ఒక్కింటికి రూ.1.00 చొప్పున నెల ఒక్కింటికి ఒక్కొక్క వ్యక్తికి 4 కిలోల చొప్పున. |
| చక్కెర | ః | ఒక్కొక్క కార్డుకు నెలకు ½ కిలోను రూ. 6.75పైసల చొప్పున |
| గోధుమలు | ః | ఒక్కొక్క కార్డుకు నెలకు కిలో ఒక్కింటికి రూ.7.00 చొప్పున ఒక కిలో |
| కిరోసిన్ | ః | మునిసిపాలిటీలుః 4 లీటర్లు, ఇతర ప్రాంతాలు 2 లీటర్లు, ఎల్‌పిజి హోల్డర్లకు నెలకు లీటరు ఒక్కింటికి రూ.15.00 చొప్పున ఒక లీటరు. |

కిలో రూ. 5.70 చొప్పున బిపిఎల్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నెలకు 51,131 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫారల సంస్థ కొనుగోలు చేసి, కిలోకు రూ.1.00 చొప్పున కార్డుదారులకు పంపిణీ చేస్తున్నది.

కిలో రూ.3.03 చొప్పున ఎఎవై పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నెల ఒక్కింటికి 31,798 మెట్రిక్ టన్నుల పరిమాణం గల బియ్యాన్ని కొనుగోలు చేసి, కిలోకు రూ.1.00 చొప్పున కార్డుదారులకు పంపిణీ చేస్తున్నది.

కిలో రూ.8.38 చొప్పున ఎపిఎల్ పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి నెల ఒక్కింటికి 76,594 మెట్రిక్ టన్నుల పరిమాణం గల బియ్యాన్ని కొనుగోలు చేసి, కిలోకు రూ.1.00 చొప్పున కార్డుదారులకు పంపిణీ చేస్తున్నది.

కిలో రూ.28.00 చొప్పున బహిరంగ మార్కెటు నుండి నెలకు 6,900 మెట్రిక్ టన్నుల పరిమాణం గల చక్కెరను కొనుగోలు చేస్తున్నది.

ఇ) 30.06.2014 తేదీ వరకు నెల ఒక్కింటికి 1 కిలో రూ.50 /- చొప్పున బిపిఎల్ కార్డుదారులందరికి కందిపప్పును పంపిణీ చేయడమయింది. 2014, ఏప్రిల్ వరకు నెలకు ఒక్కో కార్డుకు 1 లీటరు పామాయిల్ చొప్పున రూ.40 /- లకు పంపిణీ చేయడమయింది.

ఈ) పామాయిల్‌కు సంబంధించి 2013, సెప్టెంబర్ నుండి పిడిఎస్ ద్వారా బిపిఎల్ కుటుంబాలకు పంపిణీ కొరకు ఉద్దేశించిన పామాయిల్ సరఫరాను కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసింది.

బిపిఎల్ కార్డుదారులందరకి పామాయిల్ లభ్యంగా ఉండేటట్లు చేయడానికి 1 లీటరు ప్యాకెట్‌కు రూ.23లకు సబ్సిడీని భరిస్తూ (కొనుగోలు ధర రూ.63లు, వినియోగదారునికి ఇచ్చే ధర రూ.40లు) 2013, అక్టోబరు నుండి 2014, ఏప్రిల్ వరకు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించింది.

రాష్ట్ర విభజన తరువాత, అమ్మహస్తం పథకం క్రింద సరఫరా చేసిన ఇతర సరుకులతోపాటు కార్డుదారులందరికి సబ్సిడీ రేట్ల క్రింద సరఫరా కొరకు ఉద్దేశించిన కందిపప్పు సరఫరాను నిలిపివేయడమయింది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, పామాయిల్ గత సంవత్సరం నుండి సరఫరా చేయకపోవడంతో కేజీకి రూ.23ల చొప్పున ప్రభుత్వానికి కలిసి వచ్చింది. ఈ 12 నెలల్లో ప్రభుత్వానికి ఒక్కొక్క కార్డుదారుని మీద రూ.276లు మిగిలింది. అందుకే నిన్న ఇక్కడ సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, చాలా తెలివిగా చెప్పారు. ఈ రూ.276లను మిగిల్చి రూ.240లకు సరిపడా ఆహార పదార్థాలను సంక్రాంతి పండుగకు చంద్రన్న కానుకగా ఇచ్చారు. ఇప్పుడు పామాయిల్, పప్పులను ప్రభుత్వం తగ్గించుకుంటూ వస్తుంది. అధ్యక్షా, బువ్వలోకి కొంత నూనె, కొంత పప్పు అవసరం. నాకన్నా, మీ కన్నా కూడా ఈ పదార్థాల యొక్క అవసరం మంత్రి గారికే బాగా తెలుసు. కాబట్టి దానిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? మీరు కె.జీ ఆయిల్ ఇస్తే మేము రెండు కె.జీల ఆయిల్ ఇస్తామని, మీరు కె.జీ పప్పు ఇస్తే మేము రెండు కె.జీల పప్పు ఇస్తామని అనకపోయినా పరవా లేదు. నిలిపివేసిన వాటిని పునరుద్ధరించమని నేను కోరుతున్నాను. ఈ విధంగా మిగిల్చిన దానితో సంవత్సరానికి ఒకసారి కానుకగా పెట్టి ఇచ్చే బదులు నెలా, నెలా వారికిచ్చేది ఏదో ఇచ్చి వేస్తే వాళ్లకు ఇబ్బంది లేకుండా ఉంటుంది కాబట్టి దానిని పునరుద్ధరించమని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఏదో పండుగకు ఇస్తామని చెప్పాము కాని నెల, నెలా ఇస్తామని చెప్పలేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అమ్మా, నేను అడగలేదు. నేను ఇవ్వమని చెప్పలేదు. మీరు ఇస్తామని తెలుగుదేశం మేనిఫెస్టోలోనూ పెట్టలేదు. ఎక్కడా చంద్రన్న కానుకగా ఇస్తామని చెప్పలేదు. మీకై మీరే ఇస్తామంటే వాళ్లు తీసుకుంటున్నారు. ఉప్పు, పప్పే కాదు నాయనా, ఒక క్వార్టర్ మందు కూడా ఇవ్వమని అడుగుతున్నారని నిన్న ముఖ్యమంత్రి గారితో కూడా నేను డైరెక్ట్‌గానే చెప్పాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః సార్, సభ్యులు ఏమి మాట్లాడుతున్నారు? ఉప్పు, పప్పుతో సారా ఇవ్వమని అడగడం ఏమిటి? ఎంత త్రాగే అలవాటు ఉంటే మాత్రం ఈ విధంగా మాట్లాడవచ్చా? ఇందుకు సభ్యులు క్షమాపణ చెప్పాలి.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అమ్మా.. ముఖ్యమంత్రి గారు నేను చెప్పిన దానికి నవ్వి, రిప్లై కూడా ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ ః చెంగల్ రాయుడు గారు.. రాజకుమారి గారు.. అది అయిపోయింది కదా. దయచేసి కూర్చోండి.

శ్రీ సి. రామచంద్రయ్య ః (శాసనసభ నియోజక వర్గం) (రాజకుమారి గారిని ఉద్దేశించి) చంగల్ రాయుడు గారు ఆ విషయాన్ని లైటర్ వ్యూలో చెప్పారు. ముఖ్యమంత్రి గారు కూడా దానిని లైట్‌గా తీసుకున్నారు. మీరు ఎందుకు దానిని రాద్ధాంతం చేస్తారు?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, మేము దీనిని లైట్‌గా తీసుకోం. సభ్యులు ఆ విధంగా మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పాలి.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అమ్మా, ముఖ్యమంత్రి గారు గొప్పా, మీరు గొప్పా?

మిస్టర్ ఛైర్మన్ ః రామచంద్రయ్య గారూ.. కరెక్టే కాని, అదే విషయాన్ని ప్రతిసారి చెప్పడం భావ్యంగా ఉండదు కదా.

శ్రీ సి. రామచంద్రయ్య ః అధ్యక్షా, ప్రతిసారి చెప్పడం కూడా కరెక్ట్ కాదు. అందుకే, నేను నిన్న ఒక సలహా ఇస్తానంటే మీరు నాకు అవకాశం ఇవ్వలేదు. వాళ్లు provocate చేసేకొద్దీ ఇక్కడ మా దగ్గర reaction వస్తుంది. వాళ్లు provocate చేస్తే ఇబ్బంది.

(అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, ఒక్క నిమిషం..

మిస్టర్ ఛైర్మన్ః రాజకుమారి గారూ.. నేను ఎవరికి మైక్ ఇవ్వలేదు. దయచేసి అందరూ కూర్చోండి. చంగల్ రాయుడు గారూ.. సబ్జెక్ట్ గురించి మాట్లాడండి. ఇతర విషయాలు ఎందుకు?

శ్రీమతి పరిటాల సునీతమ్మః అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు.. పామాయిల్‌పై కేంద్రం సబ్సిడీ ఇవ్వడం నిలిపివేసింది. ఈ విషయం గౌరవ సభ్యులకు తెలుసు. ఆహార భద్రత చట్టం క్రింద ఏప్రిల్, 1 వ తేదీ నుండి అమలు చేస్తున్నాము. తదుపరి ఈ విషయాన్ని పరిశీలిస్తాము.

MR.CHAIRMAN: Question Nos.7959 (32), 8017 (33), 7970 (34), 7894 (35) and 8034 (36) are postponed at the request of the Members

## ఏపివివిపి సిబ్బందికి వేతనాలు

ప్రశ్న నెం. 7912 ( 39 )

సర్వశ్రీ కె.యస్.లక్ష్మణరావు, డా.ఎం.గేయానంద్, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఏపివివిపిలో పనిచేస్తున్న పొరుగు సేవల సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు సరిగా అందడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఎప్పటిలోగా వేతనాలను చెల్లించడమవుతుంది?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్ ) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఏపివివిపిలో డిసెంబర్ వరకు అందరికి వేతనాలు అందజేశాము. అవుట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారికి, కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వారికి సంబంధించిన బిల్లులు జిల్లాల నుండి రావాలి. బిల్లులు రాగానే చెల్లిస్తాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన వేతనాలు ఇంతవరకు చెల్లించలేదు. డిసెంబర్ వరకు పే చేసామని మంత్రి గారు అంటున్నారు కాని, వారికి ఇంతవరకు రాలేదు. What about the salaries pertaining to January and February-2015?

శ్రీ కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఏపివివిపిలో బిల్లులను ట్రెజరీ ద్వారా కాకుండా వేరే విధంగా చెల్లిస్తున్నారు. దానికి ఒక anomaly ఉంది. ట్రెజరీ ద్వారా కాకుండా ఎప్పటికప్పుడు బిల్లులు సబ్మిట్ చేస్తే పే చేస్తున్నాము. దాని వల్ల ఆలస్యమవుతుంది. ఆ anomaly ని కూడా త్వరలో సరిచేస్తాము.

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి : అధ్యక్షా, వాళ్లు ఇచ్చే సేవలు చాలా ఎక్కువ. మనం చెల్లించే వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, వైద్య విధాన పరిషత్తులో పనిచేస్తున్న ఉద్యోగులలో రెగ్యులర్, కంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న వారున్నారు. వాళ్లకు గత 8 నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. ఆ విషయాన్ని చాలా సందర్భాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కొన్ని సార్లు పేమెంట్ చేశామంటున్నారు కాని వారికి రావు. ఒక్కొక్కసారి బడ్జెట్ విడుదలలోనే సమస్య ఉంటుంది. ఇది చాలా పెద్ద సమస్యగా ఉంది. ఉదాహరణకు, మొన్న గోదావరి జిల్లాలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న వైద్యవిధాన పరిషత్తు ఉద్యోగి ఒకరు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం పేపర్‌లో కూడా వచ్చింది.

శ్రీ కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, అతనిది ఆత్మహత్య కాదు. హార్ట్ ఎటాక్.

డా. ఎం. గేయానంద్ ః అధ్యక్షా, నేను ఆ కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడాను. ఏ కారణం వల్ల చనిపోయినా అసలు కారణం ఏమిటంటే.. వాళ్ల పిల్లలకు కాలేజీ ఫీజులు కూడా చెల్లించడానికి ఆయన దగ్గర డబ్బు లేదు.

ఉ. 10.20

ఇంటి అద్దె బకాయి ఉంది. జీతాలు రావు. బహుశః దాని వల్ల హార్ట్ అటాక్ వచ్చిందేమో నాకు తెలియదు. ఎన్ఆర్హెచ్ఎమ్‌లలో పనిచేసేవాళ్లకు, ఇతర టెక్నీషియన్లకు డబ్బులు రావడం లేదు. వాళ్లందరకూ బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? ఎప్పుడు వాళ్లకు జీతాలు ఇస్తారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, ఏపివివిపి యాక్టులోనే కొన్ని ఇబ్బందులున్నాయి. వాళ్ల జీతాలు ట్రెజరీ ద్వారా రాకపోవడం కూడా ఇబ్బందికి గల కారణం. 193 పిహెచ్‌సిలు ఉంటే అందులో 120 వైద్య విధాన పరిషత్తు క్రింద ఉన్నాయి, 73 డైరెక్టర్ హెల్త్ క్రింద ఉన్నాయి. ఏది ఎందులో ఉన్నదో మనకే తెలియకుండా ఉన్నది. కొన్ని అనామలీస్ ఉన్నాయి. త్వరలో రెక్టిఫై చేయబోతున్నాము, ఈ ఉద్యోగులకు ట్రెజరీ ద్వారా జీతం రాదు. దురదృష్టం. ఎందుకంటే అప్పుడు వచ్చిన చట్టంలో అలా ఉన్నది. ఎప్పటికప్పుడు జిల్లాల నుండి బిల్స్ పంపితేనే వారికి అప్పుడు జీతాలు వస్తాయి. నిజంగానే డిలే అవుతున్నది. డిసెంబరు వరకూ పే చేసేశాము. ఫిబ్రవరి వరకూ ట్రామా కేర్ వారికి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వారికి తయారు చేస్తున్నాము. త్వరలోనే వారికి పే చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

డా. ఎమ్. గేయానంద్ ః వారికిది జీవన్మరణ సమస్య సార్. ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు. ఎప్పటిలోగా ఇస్తారో చెప్పండి. ఉగాది పండగకు ఇస్తారా?

డా. కామినేని శ్రీనివాస్ ః సమస్య నాకు కూడా అర్థమవుతున్నది. బడ్జెట్ రిలీజ్ రాగానే మొదట వాళ్లకు పే చేస్తాము.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఉద్యోగులకు సంబంధించి అంతకుముందు ఒకటే మినిస్ట్రీ కింద ఉన్నదానిని మూడు విభాగాలుగా చేసి ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్తులో ఉండే ఉద్యోగులకు 010 హెడ్ కింద కాకుండా విడిగా ఇచ్చే ఏర్పాటు చేశారు. అదృష్టవశాత్తు ఇప్పుడు ఒకళ్లే మినిస్టరు ఉన్నారు కాబట్టి అన్ని వ్యవస్థలు కూడా మీ ఆధీనంలోకే వచ్చాయి కాబట్టి మిగతా డైరెక్టరేట్స్ లాగా వాళ్లకు జీతాలు ఇవ్వడానికి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను. అంతకుముందు మంత్రిగారిని కలిశాము, మాట్లాడాము సానుకూలంగా స్పందించారు. కార్యాచరణకు వచ్చే సరికి అది పెండింగ్‌లో ఉన్నది. ఎప్పటిలోగా చేస్తారు. మా ఒంగోలులో రెగ్యులర్ ఉద్యోగులు కాకుండా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు 18 నెలలుగా ట్రామా కేర్ వాళ్లకు జీతాలు లేవు. మంత్రిగారిని మూడు సార్లు, సెక్రటరీ గారిని ఏడు సార్లు కలిశాను. ఆఖరికి సెక్రటరీ గారు నిన్ను చూస్తే నేను భయపడాల్సి వస్తోందని కూడా అన్నారు. ఆయనను వెళ్లి కలవాలంటే

కూడా నాగు సిగ్గనిపిస్తోంది సార్. ఇంతకుముందు ఆయన కనిపిస్తే కూడా నేను పక్కకు వెళ్లిపోయాను. 18 నెలలుగా జీతాలు లేకుండా ట్రామా కేర్ సెంటర్లో పనిచేస్తున్నారు అధ్యక్షా. ఈ విషయమై కమీషనర్ గారిని, డైరెక్టరు గారిని అడిగితే ఆడిటింగ్ అంటారు, ఏదో లోపమంటారు, ఏదో సెంటర్ నుండి ఫండ్స్ రాలేదంటారు ఏవేవో కథలు చెబుతారు సార్. పనిచేసినవాళ్లకు 18 నెలలకు జీతం ఇవ్వకపోతే ఎలా? అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్న లోపాలు, అవినీతి వల్ల నష్టపోయేది మాత్రం కష్టపడి పనిచేసే ఎంప్లాయిస్, వర్కర్లు. ఈ వ్యవస్థలో మార్పు తీసుకురావలసిన అవసరమున్నది. గత మూడు సంవత్సరాల నుండి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, పర్మినెంట్ ఎంప్లాయిస్ వాళ్ల టెర్మినేషన్, సస్పెన్షన్లకు నా సమయం, సర్వీసెస్ కేటాయించాను. అందులో ఎటువంటి మార్పు లేదు. ఈ విషయంలో మంత్రిగారు స్పష్టమైన, కాంప్రెహెన్సివ్‌గా హామీ ఇచ్చి ఎంప్లాయిస్‌ను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది. నిన్న ముఖ్యమంత్రి గారు కూడా The only Department where I have not come into grips is the Medical and Health Department. అని చెప్పారు. మంత్రిగారు స్వయంగా డాక్టరు. ఆయనకు అనుభవం ఉన్నది. మానవాభివృద్ధికి సంబంధించి ప్రధానమైన సబ్జెక్ట్ ఇది. గ్రాస్ రూట్‌లో పనిచేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్‌గా జీతాలిచ్చే వ్యవస్థని పునరుద్ధరించకుండా పైపైన ఏం మాట్లాడినా లాభమేముంది? ఒకటవ తేదీనాడు వాళ్ల బ్యాంకులలో తప్పనిసరిగా జీతం పడే వ్యవస్థని ఎట్లా ఏర్పాటు చేస్తారు? అక్కడ నుండి బిల్లు రాలేదు, ఇక్కడ నుండి బిల్లు రాలేదు అనేదానికి సంబంధం లేదు. అసలు గత ప్రభుత్వ హయాంలో అయితే, వచ్చినా రాకపోయినా ఒకటవ తేదీనాడు జీతం వేయండి, ఎవరైతే బిల్లు పంపలేదో వారిపైన చర్యలు తీసుకోండి, బిల్లు పంపిన తరువాత ఎక్కువ తక్కువలు ఉంటే ఆ తరువాత నెలలో అడ్జస్ట్ చేయమనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పుడు కొంతమేరకు బాగానే నడిచింది. మళ్లీ కొత్త ప్రభుత్వం వచ్చింది, కొత్త వ్యవహారం మొదలైంది. అధికారులు మారిపోయారు, కొత్త పద్ధతులు వచ్చాయి. మూడు నెలలు, ఆరు నెలలు, ఆఖరికి 18 నెలలు జీతాలు రాలేదంటే ఎవరైనా ఆశ్చర్యపోతారు. ప్రపంచంలో ఉన్నామా, అడవిలో ఉన్నామా అనిపిస్తుంది. దీనికి ఒక పరిష్కార మార్గాన్ని చూపించమని నేను కోరుతున్నాను. ప్రజలకు విశ్వాసం కల్పించండి. నేను రెండు సంవత్సరాల నుండి ఈ విషయంపై పనిచేస్తుంటే ఆరు నెలలకు మాత్రమే జీతాలు ఇచ్చారు. మిగిలిన తొమ్మిది నెలలకు జీతాలు ఇవ్వాల్సిన అవసరమున్నది. విద్యా, వైద్య వ్యవస్థల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా పనిచేసే కార్మికులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరూ దయనీయమైన పరిస్థితులలో ఉన్నారు. వీరందరినీ ఆత్మహత్యలకు పురిగొల్పే పరిస్థితులను ప్రభుత్వం కల్పిస్తున్నది. ఈ విషయంపై ఉన్న సీరియస్‌నెస్‌ను అర్థం చేసుకోండి. తగిన పరిష్కార మార్గాలను ప్రతిపాదించి అది meticulous గా అమలయ్యేట్లు చేయాలని కోరుతున్నాను. ఉగాది పండుగ వస్తోంది. జీతాల్లేవు. పండగనాడు ఏం జరిగితే సంవత్సరమంతా జరుగుతుందనేది ఒక సాంప్రదాయం. ఉగాదినాటికన్నా జీతాలు ఇవ్వకపోతే, వచ్చే ఉగాది వరకూ ఇంతేనా? కాబట్టి, ఈ నమ్మకాలను వమ్ము చేస్తాము, ఉగాదికల్లా జీతాలిస్తాము అని మంత్రిగారిని హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రాబోయేది మన్మథనామ ఉగాది సంవత్సరం. మా ప్రాంతానికి వెళ్లి అక్కడ ఉద్యోగులకు మేము కూడా సమాధానం చెప్పవలసి ఉంటుంది కాబట్టి దయచేసి అర్థం చేసుకుని సహకరించవలసిందిగా కోరుతున్నాను.

డా. ఎమ్. గేయానంద్ : స్వీపర్ల గురించి కూడా పట్టించుకోవాలి. తరువాత, వైద్య విధాన పరిషత్తులో పనిచేసే ఉద్యోగులు దాదాపు 1300 మంది ఉద్యోగాలు ఉంటాయా, ఊడతాయా? డిఎమ్ఈలో దీనిని మెర్జ్ చేస్తున్నారనే అప్రెహెన్షన్ కూడా ఉన్నది. దాని మీద కూడా మినిస్టరు గారు చెప్పాలని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినదాంతో నేను కూడా ఏకీభవిస్తాను. నిజంగానే ప్రభుత్వంలో మేము, మా హెచ్‌వోడీలు, సెక్రటరీలు ఉన్నా, కింద స్థాయిలో అమలు చేయడంలో కొన్ని సమస్యలు వస్తున్నాయి. ఒక పక్క వైద్యవిధాన పరిషత్తు యాక్టులోనే కొన్ని ఇబ్బందులున్నాయి, మరో పక్క మెర్జ్ చేస్తున్నామని మనలో మనకే కాంట్రవర్షియల్‌గా ఉన్నది. అయితే, మెర్జి చేయాల్సిన అవసరం ఉన్నది. ఎందుకంటే ఏది డైరెక్టర్ హెల్త్ కింద ఉంది, ఏది ఏపివివిపి కింద ఉంది ఏది డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ కింద ఉందనేది మనకే తెలియడం లేదు. అందుకని దీనిని ఒక స్థాయి దాకా, ప్రైమరీ హెల్త్, కమ్యూనిటీ హెల్త్ ఒక పక్కన పెట్టి, ఏరియా హాస్పిటల్స్, ఎడ్యుకేషన్ మరో పక్క పెట్టి చేయాలి. కాకపోతే ఇందులోఇంటర్ ట్రాన్స్‌ఫర్‌బుల్ కావడం లేదు. డెప్యుటేషన్ జరుగుతోంది. ఒకే డిపార్ట్‌మెంట్‌లో మనం డెప్యుటేషన్ ఇవ్వవలసి వస్తున్నది. ఇన్ని రకాలుగా ఉండడం కరక్ట్ కాదు. రిఫార్మ్స్ తీసుకురావలసిన అవసరం ఉన్నది. జీతాల విషయం చెప్పడానికి నిజంగా నాకే బాధగా ఉన్నది. ప్రభుత్వం ఎక్కడికీ పారిపోదు. జీతాలు ఇవ్వాలి.

ఉ. 10.30

జీతాలు ఆలస్యం చేయడం వల్ల ఉపయోగం ఏమీ లేదు. ఎప్పుడైనా ప్రభుత్వం సిబ్బందికి జీతాలు చెల్లించవలసిందే. ఆ విధానంలో కొంత లోపం ఉంది. ఆర్థికశాఖతో మాట్లాడి వీలైనంత త్వరలో వాటిని సరిదిద్దడానికి నా వంతు కృషి నేను చేస్తానని తమరిద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చెప్పడమే కాదు, నాకు కూడా అర్థమవుతోంది. కానీ, ఇక్కడ అనుకున్నవన్నీ క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి కొంత ఆలస్యమవుతోంది. వైద్యవిధాన పరిషత్తుకు సంబంధించి డిసెంబర్ నెల వరకూ చెల్లించడం జరిగింది. జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన బిల్లులను ఇంతవరకూ వారు పంపించలేదు. వారు బిల్లులను పంపడం కూడా ఆలస్యం అవుతుంది.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, బిల్లు పంపనివారిపై చర్యలు తీసుకోమని చెప్పండి. డి.సి.హెచ్.లకు, బిల్లును తయారుచేసేవారికి, బిల్లును మంజూరుచేసేవారికి కమీషన్ వ్యాపారం ఉంది. అవి సరిదిద్దకపోతే బిల్లు పైకి రాదు. ఈ వ్యవహారమంతా మీ అందరికీ తెలుసు. మేము చెప్పవలసిన అవసరం లేదు. బిల్లు రాకపోతే బిల్లు పంపించని వారిపై చర్యలు తీసుకోవాలి కానీ దానివల్ల నష్టపోయిన వారిపై చర్య తీసుకుంటారేంటి సార్?

శ్రీ ఎం.సుధాకర్‌బాబు: (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, ఈ విషయాన్ని చాలా మానవతా దృక్పథంతో మంత్రిగారు ఆలోచించాలి. ఇది మామూలు విషయం కాదు. నెల లేక రెండు నెలలు జీతాలు లేకపోతే వైట్ కాలర్ జాబ్స్‌లో ఉన్నవారికే డబ్బు పుట్టని పరిస్థితి నేడు ఉంది. వారు జీతం వస్తే తప్ప బ్రతకలేని సామాన్య వ్యక్తులు. వారికి 9 నెలలు, 18 నెలలు జీతాలు రాకపోతే, మేము కళ్లతో చూసింది ఏమిటంటే, రూ. 10 లు, రూ. 20 లకు వడ్డీకి తీసుకుని వారికి వచ్చే డబ్బు మొత్తం వడ్డీకే కడుతూ మళ్లీ అప్పు అలాగే పెట్టుకుని ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. దయచేసి మంత్రిగారు వారి జీతాలకోసం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని వారికి ప్రతి నెలా జీతం వచ్చే విధంగా చేస్తే వారిలా మంచి వ్యక్తి ఎవరూ ఉండరని ఆ ఉద్యోగులు మంత్రిగారిని పూజిస్తారు. దయచేసి మానవతా దృక్పథంతో ఆలోచించాలని, ఎందుకంటే వారు జీతం వస్తే తప్ప బ్రతకలేని చాలా నిరుపేదలు కాబట్టి వారికి న్యాయం చేయవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి టి.రత్నాబాయి: (నామినేటెడ్) అధ్యక్షా, గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన టెక్నీషియన్లు లేకపోవడం వల్ల ప్రతి కేసు హెడ్‌క్వార్టర్స్‌కు రావడం జరుగుతోంది. దానివల్ల పేషెంట్లు అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది. ముఖ్యంగా, ఈమధ్య హాస్టళ్లలో ఉండే చాలా మంది విద్యార్థులు iron deficiency వల్ల చాలా బలహీనంగా తయారై చనిపోవడం జరుగుతోంది. అంతేగాక, సికిల్ సెల్ జబ్బు కూడా చాలా ఎక్కువగా ఉందని అంటున్నారు. దాని విషయంలో కూడా మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలని, దయచేసి గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టెక్నీషియన్లను నియమించాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, ఈరోజే సంబంధిత కార్యదర్శులనందరినీ కూడా పిలిచి మాట్లాడి, నేషనల్ హెల్త్ మిషన్‌లో వచ్చిన నిధులు పాఠశాల విద్యార్థులకు కూడా కేటాయించడానికి, రీఆర్గనేజేషన్ విషయంలో కూడా మాట్లాడి జీతాలు త్వరగా రావడానికి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని నేను తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Sir, Today I want to take some of the problems faced by so many hospitals in the State. In our village, Vempally Government Hospital, there are three persons working for sweeping, to conduct postmortem and all these type of things. వారి బాధ ఏమిటంటే, వారికి రూ. 5 వేలు Contingency Fund ను చెల్లిస్తే, ఆ మొత్తాన్ని ఆ ముగ్గురు షేర్ చేసుకోవాలి. ఆ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రి. నేను మొదటిసారి ఆ ఆసుపత్రులను సందర్శించినపుడు పులివెందులలో మాత్రమే కాక చాలా ఆసుపత్రుల్లో డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. లక్షల్లో డబ్బు వృథా అవుతున్నా పేదప్రజలకు సరైన వైద్యం అందడంలేదు. ఆసుపత్రి బయట, లోపల కూడా పరిశుభ్రంగా ఉండడానికి పొరుగుసేవలు లేదా కాంట్రాక్టు ఉద్యోగుల ద్వారాగానీ సిబ్బందిని నియమించాలి. Unless the hospital campus is clean, nobody will prefer to go there. 30 పడకల ఆసుపత్రికి కేవలం రూ. 5 వేలు ఇచ్చి మెయిన్‌టెన్ చేయమంటే అది సాధ్యమేనా? I just request the Chair to rethink how to overcome these problems.

శ్రీ సి.రామచంద్రయ్య: అధ్యక్షా, కడపలో ఆసుపత్రి గురించి ఇంతకుముందు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. మంత్రిగారు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. కొన్ని వందల కోట్లు ఖర్చుచేసి రిమ్స్ ఆసుపత్రిని నిర్మించారు. ఒక మెడికల్ కళాశాల, ఒక డెంటల్ కళాశాల, ఒక నర్స్ ట్రైనింగ్ కళాశాల అక్కడ ఉన్నాయి. అక్కడకు సర్వీస్ ఆటోలో వెళ్లాలన్నా కనీసం రూ. 50 లు చెల్లించనిదే అక్కడకు వెళ్లలేము. సాధారణ జబ్బులకు రూ. 25 లు చెల్లిస్తే కడప టౌన్‌లో ట్రీట్‌మెంట్ దొరుకుతుంది. అక్కడ డాక్టర్లు అందుబాటులో లేరు. శానిటేషన్ లేదు. అన్ని వందలకోట్లు ఖర్చు చేసి అంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి కూడా పేషెంట్లకు ఆ సేవలు ఉపయోగంలోకి రాని పరిస్థితి అక్కడ ఉంది. I am telling that location is totally wrong. అసలు ఏమైందంటే, అక్కడ ఆసుపత్రిని పెట్టడానికి పర్మిషన్ కోసం కొంతమంది బోధనావృత్తిలో ఉన్న డాక్టర్లను అక్కడకు బదిలీచేయడం జరిగింది. ఆ తరువాత కొన్నాళ్లకు వారు మళ్లీ వేరే ప్రాంతాలకు బదిలీ అయిపోయారు. ప్రస్తుతం అక్కడ డాక్టర్లు లేరు, వైద్య విద్య అధ్యాపకులు లేరు. కొన్ని వందల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిపోయింది. కాబట్టి ఈ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను

.

డా. ఎం.గేయానంద్: అధ్యక్షా, మంత్రిగారు బాగా పనిచేస్తున్నారు. ఆసుపత్రులను సందర్శిస్తున్నారు, ఆసుపత్రుల్లోనే రాత్రుళ్లు కూడా గడిపి అక్కడ పరిస్థితులను స్వయంగా తెలుసుకుంటున్నారు. వారికి తమరిద్వారా నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను కాకినాడ మరియు విజయవాడ ఆసుపత్రులకు వెళితే మంత్రిగారు ఆ ఆసుపత్రులను సందర్శించారని, అక్కడే ఉండి రెవ్యూ చేశారని వారు చెబుతున్నారు. కానీ, డి.ఎమ్.ఈ. మరియు వైద్య విధాన పరిషత్‌ను కలిపివేయడం వల్ల 1300 మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుంది, ఆ పోస్టులు పోతాయనే భయం ఉంది. అవసరమైన సంస్కరణలన్నీ చేయమనండి. వాటికి వ్యతిరేకంగా నేను చెప్పడం లేదు. నిన్న ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు కూడా నేను ఒక మాటను చెప్పాను. ఏమంటే, ఈనాడు అస్తవ్యస్తంగా ఉంటోన్న ఆరోగ్య పరిస్థితులు బాగుపడాలంటే దీనిని కాంప్రహెన్సివ్‌గా రెవ్యూచేసి ఒక కమీషన్‌ను నియమించాలి. కానీ, ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. ఆ కమిటీ కాదు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయనే విషయాలను రెవ్యూ చేయడానికి ఒక కాంప్రహెన్సివ్ హెల్త్ కమీషన్‌ను నియమించాలి. ఆ కమీషన్ రెవ్యూచేసి లోటుపాట్లును సరిదిద్దడానికి, ఆ కమీషన్ స్వయంగా తన సిఫారసులతో ముందుకు రావాలి. ఆ విధంగా ముందుకు వస్తే, ప్రభుత్వం ఒక overview తీసుకుని చేస్తే ఉపయోగపడుతుంది కానీ, పీస్‌మీల్ పనులతో, పీస్‌మీల్ రిఫార్మ్స్‌తో ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సెట్‌చేసి Crisis Management తో ఉపయోగం ఉండదు. కాబట్టి వారు ఆ దిశగా ఆలోచించాలని నేను తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అన్ని ఆసుపత్రుల పరిస్థితి కూడా ఆ విధంగానే ఉంది. నిమ్స్ కూడా ఆ విధంగానే ఉందని అన్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి మంత్రిగారు వచ్చినపుడు ప్లేట్‌లెట్స్ సెంటర్ పెట్టారు. వెంటనే ప్లేట్‌లెట్స్ యంత్రం తెస్తామని చెప్పారు. కానీ, ఇంతవరకూ రాలేదు. ఏరియా ఆసుపత్రుల పరిస్థితి మరియు వైద్యవిధాన పరిషత్ ఆసుపత్రుల పరిస్థితి కూడా ఆ విధంగానే ఉంది. సర్జన్ ఉన్న చోట మత్తుమందు డాక్టర్ ఉండడు. గైనకాలజిస్ట్ కావాలి మొర్రో అని జనం మొత్తుకుంటారు కానీ అక్కడ ఆ డాక్టరు ఉండరు. కొన్ని చోట్ల చాలా తక్కువ మంది డాక్టర్లుంటారు. కొన్ని చోట్ల చాలా ఎక్కువ మంది డాక్టర్లు అందుబాటులో ఉంటారు. ఒక హేతుబద్ధ దృక్పథాన్ని తీసుకుని ఏమి చేయాలో చేయకుండా ఆసుపత్రులను ఎలా బాగుచేస్తారు? సిబ్బందికి జీతాలు ఇవ్వమని అడిగితే ఆయన ఏర్పాటుచేస్తారు. కానీ, ప్రజల ఆరోగ్యం బాగుండకపోతే ఎలా సర్?

ఉ. 10.40

మిస్టర్ ఛైర్మన్ః మంత్రిగారు చాలా బాగా చేస్తున్నారని మెంబర్స్ అంటూనే మళ్ళీ మొదటికొస్తారు.

శ్రీ సి.రామచంద్రయ్యః మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు కానీ పరిష్కారం కావడంలేదు.

డా. కామినేని శ్రీనివాస్ః ముఖ్యమంత్రిగారు స్వయంగా చెప్పారు. అయినా పరిష్కారం కావడంలేదు. సమస్యకూడా చెప్తాను. ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన్ పరిషత్తులో ఉద్యోగులెవర్నీ తొలగించడంలేదు. ఎప్పుడెప్పుడు అవసరాలుంటే దానిని బట్టి చేసుకుంటూ వచ్చారు. రాజీవ్‌గాంధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) అని కడప, ఒంగోలు, శ్రీకాకుళంలో పెట్టారు. అది వేరే యాక్ట్‌ద్వారా తీసుకొచ్చారు. అక్కడ ఉద్యోగులను కాంట్రాక్టు పద్ధతిలో

తీసుకొచ్చారు. అప్పట్లో వాళ్ళకి కొంత జీతం ఎక్కువ ఇవ్వడంవల్ల వాళ్ళు వచ్చారు. ఇప్పుడేమో వాళ్ళు మేం పనిచేయలేమంటున్నారు. ఎక్కడా ఏమీ అనైతికంగా జరగడంలేదు. ఒక ఇంజనీర్, ఒక ఐఏయస్, ఐపియస్ అధికార్లు ఇలా ఏ వృత్తిలోనూ లేనిది వైద్యులకు మాత్రం ఎక్కడైతే చేరుతారో పదవీవిరమణ వరకూ అక్కడే ఉండాలంటారు. అక్కడున్న రాజకీయనాయకుల ఒత్తిడివల్ల వారు ట్రాన్స్‌ఫర్‌కాకుండా అక్కడే ఉంటున్నారు. అంతేగాకుండా చాలామందికి సొంతంగా ప్రాక్టీస్‌కూడా ఉంది. ఎవరినైనా ట్రాన్స్‌ఫర్ చేస్తే, ప్రజాప్రతినిధులు వచ్చి ఆయన బాగా చేస్తున్నారు ట్రాన్స్‌ఫర్ వద్దంటారు. కలెక్టర్, ఇంజనీర్ బాగాచేసినా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నప్పుడు వైద్యులను ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేయకూడదు. నిజంగా దీంట్లో ఇబ్బందులున్నాయి. సోషల్ ఆబ్లిగేషన్స్ ఉన్నాయి. వైద్యులంటే గౌరవం కాబట్టి ఆయనను కాపాడాలి అంతే.

నేను గత సమావేశాలలోకూడా చెప్పాను. చాలా రిఫార్మ్స్ తీసుకురావాలి. ఇవాళ నేను ఓపెన్ స్టేట్‌మెంట్ చెప్పాను. జేబులో రూపాయి ఉన్నవాడెవరూ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళడంలేదు. ఏ గతీలేనివాళ్ళే వెళ్తున్నారు. పరిస్థితి అది. We do accept. అంటే ఆ లోపం ఒక్క వైద్యులదే కాదు. పై నుంచి కిందిదాకా ఉంది. పాలసీలలోనే ఉంది. అన్నీ సరిచేయాల్సిన అవసరముంది. అలా సరిచేయాలని నేను చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాను. నేను మీడియాకోసం ఆసుపత్రిలో పడుకోలేదు. వీళ్ళు ఎన్నిచెప్పినా they are taking it in a lighter manner. రాజకీయనాయకులు ఇట్లాగే చెప్తారనే అభిప్రాయం ప్రజలలో ఉంది. అందుకే నేను what I mean to say అని చెప్పడానికే వెళ్ళి పడుకుంటున్నాను. పైగా స్వైన్‌ఫ్లూ ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాలంటే భయంగా ఉందనే అభిప్రాయం పోవాలనే స్వైన్‌ఫ్లూ ప్రభావం లేదని హామీ ఇవ్వడానికే నేను ఆయా ఆసుపత్రులకు వెళ్ళాను తప్ప మీడియా అట్రాక్షన్‌కు వెళ్ళలేదు. నిజంగానే రిఫార్మ్స్ చేయాల్సిన అవసరముంది. దానికి అందరియొక్క సహకారం కావాలి. పూర్వం ఇదే ప్రభుత్వ ఆసుపత్రులకు ఎం.పిలు, ఎం.ఎల్.ఏలు, మంత్రులు అందరూ వెళ్ళేవారు. ఇవాళ ఎం.పి, ఎం.ఎల్.ఏ, ఎం.ఎల్.సిలు, మంత్రులు ఎవరూ కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వైద్యానికి వెళ్ళడంలేదు. ప్రభుత్వ ఆసుపత్రులు ఆ స్థాయిలో ఉన్నాయి. దానికి నిధులలేమి ఉంది. చాలా ఇబ్బందులున్నాయి.

శ్రీమతి పమిడి శమంతకమణిః మావి రెండు ప్రశ్నలున్నాయి.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః చాలా సమయముంది కాబట్టి నాది ఒక చిన్న అంశముంది.

మిస్టర్ ఛైర్మన్ః మంత్రిగారు మాట్లాడుతుంటే మధ్యలో లేస్తే ఎట్లాగండి.

శ్రీ జూపూడి ప్రభాకరరావుః (నామినేటెడ్) మంత్రిగారు అన్నారు కాబట్టి ఒక తీర్మానం చేద్దాం. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు should go to the Government Hospitals for their Medical Tests. ప్రభుత్వ ఆసుపత్రులలో పరికరాలు పెట్టండి. మౌలికసదుపాయాలు ఇవ్వండి. Please, don’t refer the patients to Apollo or Ashoda Hospitals and refer the patients only to the Government Hospitals. అక్కడ ఒక్క యంత్రం కూడా ఇవ్వకుండా దానిని నిర్వీర్యంచేశాము. అదే ప్రైవేటు ఆసుపత్రుల వాళ్ళు లోన్ తీసుకుని మంచి పరికరాలను పెట్టుకున్నప్పుడు టెస్టు చేయించుకోవడానికి ఎక్కడికెళ్తారు? Please, first you provide all the essential requirements, infrastructure in the

Government Hospitals. One side you are ignoring the Government Hospitals without providing any kind of necessary infrastructure and you are telling that the Government representatives are not going to the Government Hospitals. This is not correct Sir. First you provide infrastructure by taking an oath. అప్పుడు ప్రజలకు నమ్మకముంటుంది. మంత్రిగారికి రెసిస్టెన్స్ ఎక్కువ కాబట్టి స్వైన్‌ఫ్లూ రాకపోవచ్చు. కానీ వేరేవాళ్ళందరూ పోయి ప్రభుత్వ ఆసుపత్రిలో ధైర్యంగా పడుకోలేరు కదా. Please, Minister Garu you take it in a positive manner.

డా. కామినేని శ్రీనివాస్ః దయచేసి వినండి. వైద్యులవల్లే కాదు ప్రభుత్వంలోనే లోపముందని నేను చెప్పాను కదా. There are so many కానీ స్వైన్‌ఫ్లూ గురించి అందరూ భయపడుతున్నారు. నిజంగా అందర్నీ ఇవాళ ఎడ్యుకేట్ చేశాము. భయపడడంవల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నాయని అందరిలోనూ ధైర్యం కలిగించడం కోసం, అన్నిచోట్లా ఐసులేషన్ వార్డ్స్ క్రియేట్ చేశామని చెప్పడానికే వెళ్ళాము కానీ వేరే కారణంకాదు. దయచేసి పాజిటివ్‌గా చెప్పాలి. అలాగే సిబ్బందిని ఎవర్నీకూడా తొలగించడంలేదు.

డా. ఎం.గేయానంద్ః ప్రభాకర్‌గారు చెప్పిన అంశంలో నా సూచన ఒకటే బడ్జెట్ సమావేశాలు అయిపోయిన తరువాత ఏప్రిల్ మొదటివారంలో వైద్యం, ఆరోగ్యం విషయంలో ఆసక్తి ఉన్న ఎం.ఎల్.ఏలను, ఎం.ఎల్.సిలను స్పెసిఫిక్‌గా పిలిచి ఒక రోజంతా హెచ్ఓడిలతో రివ్యూ పెట్టి ఏం చేయాలనేది నిర్ణయం తీసుకోండి.

డా. కామినేని శ్రీనివాస్ః నా హక్కుల్ని నేను ఉపయోగించుకోవడంలేదు.

(అంతరాయం)

MR. CHAIRMAN: Now, I am going to take up next question.

## కొత్తగా గిడ్డంగుల నిర్మాణం

ప్రశ్న నెం. 8010 (37)
శ్రీమతి నన్నపనేని రాజకుమారి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేయడం కోసం అన్ని మండలాలలో గోదాములు నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఆ) గోదాముల నిర్మాణానికి నిధులు విడుదల కోసం కేంద్ర ప్రభుత్వానికి ఏవైనా ప్రతిపాదనలు పంపడమయిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

గౌరవనీయులైన వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు)

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజి క్రింద రూ.199.95 కోట్లు అంచనా వ్యయంతో 2.875 లక్షల మెట్రిక్ టన్నుల సామర్ధ్యంతో 80 గోదాముల నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడమయింది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, నిజానికి గిడ్డంగుల సమస్య ఎంతగా ఉందంటే వేర్‌హౌసింగ్ కార్పొరేషన్‌కుకానీ, వ్యవసాయశాఖకుకానీ గిడ్డంగులు చాలా తక్కువగా ఉన్నాయి. ఈరోజున మాగాణి భూములలో ధాన్యం పండిన తరువాత రేట్లు లేనప్పుడు నిలవ ఉంచుకోవాలని రైతులంతా అనుకుంటారు. సన్న, చిన్నకారు, కౌలురైతులైతే ఎప్పటికప్పుడు ధాన్యాన్ని అమ్మేసి వాళ్ళు తెచ్చుకున్న అప్పలను తీర్చుకుంటారు. కానీ కొంతమంది పెద్ద రైతులు ధాన్యం రేటు లేనప్పుడు నిలవపెట్టుకుంటారు. ఆ నిలవపెట్టుకోవాలంటే ప్రైవేటు గిడ్డంగుల్లో చాలా అద్దె ఉంటుంది. గిట్టుబాటుధర రాదు. అందుకని ప్రభుత్వం కొంత సబ్సిడీ ఇచ్చి వాటిని తీసుకుంటే బాగుంటుందనేది ఒక సూచన.

అలాగే మేము నిధులు మంజూరు చేశామని, ఎప్పుడో గిడ్డంగులను కట్టిస్తామని అనడంకన్నా ప్రైవేటు గిడ్డంగులను ప్రభుత్వమే తీసుకుని వారికి తక్కువ అద్దెతోటి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తే బాగుంటుంది. యుద్ధ ప్రాతిపదికపైన వెంటనే వీటిని ఏర్పాటు చేయాలి. ఎందుకంటే వర్షాకాలం మొదలవుతుంది. ధాన్యాన్ని అలా పోసేసి ఉంచుకుంటే ఆవిర్లు వచ్చి కలర్ మారిపోతోందని చాలామంది రైతులు ఫోన్‌చేసి చెప్తున్నారు. ఆ ధాన్యాన్ని నలిచినప్పుడు గింజలు విరిగి నూకగా మారిపోవడమేగాక, బరువుతగ్గడం జరిగి రేటుకూడా తక్కువ వస్తుంది. అంతేకాకుండా ఒక రకమైన పురుగుపట్టి పొట్టు వస్తుంది. మిర్చియార్డులో మిర్చిపెట్టాలంటే కూడా వారికి కావలసిన సదుపాయాలు లేవు. పుల్లారావుగారు రైతు కుటుంబం నుంచి వచ్చారు. రైతులకోసం ఉద్యమాలు చేసి వచ్చినటువంటి వ్యక్తి. అలాగే అన్ని జిల్లాలు కూడా విరివిగా తిరుగుతున్న వ్యక్తి కాబట్టి అన్ని జిల్లాలలో ఈ సమస్య ఉంది. అందుకోసం మీరు యుద్ధ ప్రాతిపదికపైన గిడ్డంగులను నిర్మించాల్సిన అవసరముంది. అలాగే ప్రైవేటు గిడ్డంగులను ప్రభుత్వం అద్దెకు తీసుకుని రైతులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను. దానిగురించి తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

ఉ. 10.50

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో మొత్తం రిక్వైర్‌మెంట్ 38,47,000 మెట్రిక్ టన్నుల నిల్వ ఉండే సామర్థ్యం గల గోదాములు కావాలి. మనకు అందుబాటులో స్టేట్ వేర్ హౌస్ 4,30,000,ఎఫ్‌సిఐ 7,29,000, సిడబ్ల్యుసి 7,95,000, ఏఎంసి 7,28,000, అదేవిధంగా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ 73,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు అందుబాటులో ఉన్నాయి. మొత్తంమీద మనకున్న క్రాప్స్, ప్రొడక్షన్ బేస్ చేసుకుంటే 10,92,000 మెట్రిక్ టన్నులు సామర్థ్యం గల గోదాముల కొరత అంచనా వేయడం జరిగింది. దానికోసం కేంద్రప్రభుత్వానికి 2,87,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల కోసం ప్రతిపాదనలు పంపించాము. రాష్ట్రప్రభుత్వ నిధులతో 63 లక్షల మెట్రిక్ టన్నుల నిర్మాణం చేయబోతున్నాము. అదేవిధంగా నాబార్డ్ సహాయంతో 6 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణం మనం చేయబోతున్నాము. సుమారుగా 9,50,000 మెట్రిక్ టన్నులు సామర్థ్యంగల గోదాములని నిర్మాణం చేయబోతున్నాము. ఎక్కడైనా అవసరమైతే ప్రైవేటువారి గోదాములని అద్దెకు తీసుకుంటున్నాము. రైతులు నిల్వచేసుకోవడానికి రైతుబంధు పథకాలను కూడా అమలు చేస్తున్నాము. ఎక్కడైనా గోదాముల కొరతగా ఉంటే ప్రైవేటు వాటిని నీడ్ బేస్ మీద తీసుకుంటాము.

శ్రీ మెట్టు గోవింద రెడ్డి ః (స్థానిక సంస్థల నియోజక వర్గం – అనంతపురం) ప్రైవేటు గోడౌన్స్‌ని నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావుః అధ్యక్షా, గోదాముల నిర్మాణానికి సంబంధించి మన దగ్గర వ్యవసాయ మార్కెట్‌కు సంబంధించినవే కాకుండా, APBCL (Beverages Corporations), మార్కెట్ యార్డ్స్‌కి సంబంధించినవి, SWC కి సంబంధించినవి ఉన్నాయి. గతంలో APBCL కు సంబంధించిన స్టాకులు మన మార్కెట్ యార్డ్స్, గోడౌన్స్‌లో పెట్టుకున్నప్పుడు మన రైతులకు సంబంధించినవి పెట్టడానికి వీలు లేదని గత సంవత్సరం ఖాళీ చేయించడం జరిగింది. వాళ్లు అక్కడక్కడ సెటిల్ అయిపోయారు. ఇప్పుడు పన్ను కట్టలేదనే నెపంతో BCL కు చెందిన 22 యార్డ్స్‌ని మూసివేయడం జరిగింది. వాళ్ల ప్రొడక్ట్స్ అన్నీ కూడా ఆల్కహాల్‌తో కూడినవి కాబట్టి explode అయ్యే ప్రమాదం ఉంది. వారికి ప్రత్యామ్నాయంగా స్టాక్స్ పెట్టుకోవడానికి కావాల్సిన గోదాముల లేవు. మన వ్యవసాయ మార్కెట్‌లోనో, SWC గోదాముల లోనో అడుగుతున్న నేపథ్యంలో ఈ గోదాముల కొరత అనేది ఒక అంశం ఉంది. వివిధ డిపార్టుమెంటులు FCI, SWC, APBCL, వ్యవసాయ మార్కెట్‌లలో, ఇంకా ఇతర మార్కెట్‌లకు సంబంధించినటువంటి వాటికి కూడా గోదాముల అవసరం ఉంది. ఈ అవసరాలు వేర్వేరు కూరగాయలు పెట్టుకునే దాని దగ్గరి నుండి రకరకాలైన పద్ధతులలో కావాల్సినవి ఉన్నాయి. వీటికి సంబంధించి కాంప్రహెన్సివ్ ప్లాన్ తయారు చేసి, compartalizement కాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే చేయాలి. గౌరవసభ్యులు ఇచ్చిన సమాచారంలో రూ. 199కోట్లు అన్నారు. ఇది totally inadequate. అసలు ఏ మూలకూ సరిపోని వ్యవహారం. దీనిమీద జరుగుతున్న వ్యాపారం ఏమిటంటే కేవలం డబ్బు, రాజకీయ పలుకుబడి ఉన్నవాళ్లు ఒక ఎకరంలో బ్యాంకు లోను సహాయంతో గోడౌన్ కట్టి అందులో పనిచేసే కార్మికులు దగ్గర కూడా రూ. 3 నుండి 5 లక్షల వరకూ తీసుకుని, వాళ్ల డబ్బులతో గోడౌన్ కట్టి వాళ్లను పనివాళ్లుగా పెట్టుకుంటున్నారు. ఈ రకమైనటువంటి దోపిడీ ఇటు ప్రభుత్వం వైపు జరుగుతున్నది, అటు కార్మికుల వైపు జరుగుతున్నది. కాబట్టి నేను మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది APBCL వారి పరిధిలోకి రానప్పటికీ ఈ కన్‌ఫ్యూజన్ ఉంది, మొత్తం గోడౌన్స్‌కు సబంధించినటువంటి వ్యవస్థను comprehensive గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దీనిని సమీక్ష చేసి, కేంద్రం నుండి అత్యధికంగా రాబట్టుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో గోదాములు ఏర్పాటు చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోకుండా అవసరాన్ని బట్టి అక్కడిది ఇక్కడ, ఇక్కడది అక్కడ పెట్టడం వల్ల తీవ్రమైన నష్టం ఇటు ప్రభుత్వానికి, అటు రైతులకు జరుగుతున్నది, అక్కడ పనిచేసే కార్మికులకు కూడా తీవ్రంగా నష్టం జరుగుతున్నది. దీని మీద పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం వైపు నుండి గోడౌన్స్, సరుకు నిల్వ అనే ఒక పాలసీని తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి టి. రత్నాబాయిః అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఈ గోడౌన్స్ అనేవి లేనే లేవు. ఇప్పుడు నిర్మించబోయేవి ఎస్‌సి, ఎస్‌టిలకు మీరు ఫైనాన్స్ అసిస్టెన్స్ ఇచ్చి గూడౌన్ కట్టించేందుకు మీరు ఏమైనా ప్రయత్నం చేస్తారా?

మిస్టర్ ఛైర్మన్ ః సప్లమెంటరీ అంటే అంత నీట్‌గా ఉండాలి. నేరుగా ప్రశ్న వేశారు. ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రభుత్వ ఆర్థిక సహకారంతో గోదాములు నిర్మిస్తారా అని అడిగారు. అలా ఉండాలి కానీ,

కొంతమంది సభ్యులు ప్రియాంబుల్ చెబుతారు, కన్‌క్లూజన్ కూడా వారే చెబుతారు, మినిస్టర్ గారిని చెప్పనివ్వరు. పార్లమెంట్‌లో ఉన్న పద్ధతినే రత్నాబాయి గారు పాటిస్తున్నారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవసభ్యులు గోవిందరెడ్డి ప్రైవేటు గోడౌన్స్‌కి పర్మిషన్ ఇస్తున్నారా అని అడిగారు. ప్రైవేటు గోడౌన్స్ వాళ్లు నిర్మాణం చేసుకోవచ్చు. బ్యాంకర్స్, కేంద్రప్రభుత్వం మహిళలను ప్రోత్సహించేందుకు కొంత సబ్సిడీ ఇస్తున్నారు. ప్రభుత్వానికి అవసరమైనప్పుడు మార్కెటింగ్ యార్డుకు, ఇలాగే రైతులకు స్టాక్స్ పెట్టుకోవడానికి వచ్చినప్పుడు మార్కెటింగ్ యార్డ్సు గోడౌన్స్ చాలనప్పుడు ప్రైవేటువి తీసుకోవడానికి వీలుంటుంది. ఆ విధంగా ప్రైవేటు గూడౌన్స్ నిర్మాణం చేసుకోవచ్చు. రెండవది గౌరవ సభ్యులు చంద్రశేఖర రావు గారు అడిగిన దానికి సుమారుగా 9,50,000 మెట్రిక్ టన్నులు సామర్థ్యంగల గోడౌన్స్‌ని నిర్మాణం చేయబోతున్నామని మనవి చేస్తున్నాను. దాంతోపాటు ఈ బడ్జెట్‌లో కూడా వివిధ రకాలైనటువంటి పంటలు వైపనింగ్ ఛాంబర్స్, కోల్డ్ స్టోరేజెస్ నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టాము. ఈ నిర్మాణం పూర్తయిన తరువాత భవిష్యత్తులో రైతులు పండించే పంటలకు గోడౌన్స్ కొరత లేకుండా చేయడానికి 1లక్ష మెట్రిక్ టన్నులు ఉంది. ఆ లక్ష మెట్రిక్ టన్నుల వరకు మాత్రమే ప్రైవేటు గూడౌన్స్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. రైతులు పండించిన పంటలకు మార్కెటింగ్ యార్డు ద్వారా వచ్చినవాళ్లకు ఇతర గోడౌన్స్‌కి అథారిటీగా మార్కెటింగ్ యార్డు ఉంటుంది, మార్కెటింగ్ యార్డు ద్వారా వెళ్లినప్పుడు రైతుబంధు పథకాన్ని ఉపయోగించుకోవడానికి గాని, రైతు పండించిన పంటలు ఎక్కడ నిల్వ చేసుకున్నప్పటకీ మార్కెటింగ్ యార్డు బాధ్యత తీసుకుంటుంది కాబట్టి రైతులకు ఆ విధమైనటువంటి సెక్యూరిటీ మార్కెటింగ్ యార్డు ద్వారా ఇవ్వడం జరుగుతుంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీమతి టి. రత్నాబాయి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకంగా ఏమీ లేవని తెలియచేస్తున్నాను. ఎక్కడ అవసరం ఉంటే అక్కడ గూడౌన్స్ నిర్మాణం చేస్తున్నాము. ఏ మండలంలో అవసరం ఉంటే ఆ మండలంలో వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు గోడౌన్స్ నిర్మాణం చేయడం జరుగుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

## అనంతపురం జిల్లాలో చేపల చెరువులు

ప్రశ్న నెం. 7976 (38)
శ్రీమతి పమిడి శమంతకమణి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ శాఖ త్రవ్విన చేపల చెరువుల సంఖ్య ఎంత, వాటి నిర్వహణ కోసం ఖర్చు చేస్తున్న మొత్తం వివరాలు తెలపండి?

ఆ) అనంతపురం జిల్లాలో మత్స్య శాఖ నిర్వహిస్తున్న చేపల చెరువుల సంఖ్య ఎంత ?

గౌరవనీయులైన వ్యవసాయ, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి(శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, నిన్ననే మనం గవర్నర్ గారి ప్రసంగంలో మత్స్యశాఖ పరిశ్రమ గురించి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి మాట్లాడడం జరిగింది. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో శ్రీ కృష్ణదేవరాయుల కాలం నాటి అతిపెద్ద చెరువులు ఐదారు ఉన్నాయి. అందులో ఒకటైన సింగనమల్ల చెరువు దగ్గర చేపల విక్రయ కేంద్రంగా ఒక 5 గదులు కట్టించడం జరిగింది. కానీ ఈ రోజుకు కూడా వాటిని నిరుపయోగంగా ఉంచారు. ఆ గోడలకు చీలికలు ఏర్పడడం జరిగింది. సంబంధిత అధికారులెవ్వరూ కూడా దాని మీద చర్యలు తీసుకోవడం లేదు. రెండవది, మిడ్ పెన్నార్ రిజర్వాయరు దగ్గర చేప పిల్లల కేంద్రం ఒకటి చాలా కాలంగా నిర్వహణలో ఉంది. కానీ ఈ మధ్య కాలంలో చేపపిల్లల కేంద్రంలో ఉన్న తొట్టెలలో పాచి పట్టి ఉన్నాయి. ఏమాత్రం కూడా వాటి మీద శ్రద్ధ వహించడం లేదు. మరి ఎక్కడెక్కడ చేపల చెరువులు త్రవ్వారో మరి రిజర్వాయరులో ఎన్ని చేపలు వేస్తున్నారో, చెరువులో ఎన్ని చేపలు వేస్తున్నారో అసలు చేపల పెంపకం అనేదే అనంతపురం జిల్లాలో జరుగుతున్నదా, జరగకపోతే సంబంధిత అధికారుల మీద మీ చర్య ఏమిటి?

ఉ. 11.00

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, అంతంత పెద్ద చెరువులకు అసలు నీళ్లు ఉన్నాయా? అనంతపురంలో అసలు నీళ్లు ఉన్నాయా? మా చిత్తూరు జిల్లాలోనే 1400 అడుగులు ఉన్నాయి. ముందు నీటి వసతులు కల్పించిన తరువాత దీని గురించి మాట్లాడితే బాగుంటుంది.

శ్రీమతి పమిడి శమంతకమణిః అధ్యక్షా, మిడ్ పెన్నార్ రిజర్వాయర్‌లో ఎప్పుడూ నీళ్లు ఉంటాయి. చేపల పెంపకానికి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల లాగా ఎక్కువ సమయం అవసరం లేదు. 5 నెలల కాలలంలోనే చేపలు బాగా అభివృద్ధి చెందడం జరుగుతుంది. కాబట్టి చేప పిల్లల పెంపక కేంద్రంగా కూడా చాలా కాలంగా ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నది. దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అక్కడి ఉద్యోగులు, అధికారులు ఏమాత్రం జవాబు చెప్పడం లేదు.

శ్రీ ఎం.సుధాకర్‌బాబు : అధ్యక్షా, కర్నూలు నడిబొడ్డున చేపల కేంద్రం ఉంది. ఈ మధ్యకాలంలో దానిని పట్టించుకోవడం మానేశారు. అక్కడ చేపపిల్లలే లేవు. ఆ కేంద్రం హార్ట్ ఆఫ్‌ది సిటీగా ఉంది, కాబట్టి దానికి పూర్వ వైభవాన్ని తీసుకువచ్చే చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మెట్టు గోవిందరెడ్డి : అధ్యక్షా, రాయదుర్గం నియోజకవర్గంలో కనేకల్ చెరువు ఉన్నది. అందులో దాదాపు 9 నెలలు నీళ్లు ఉంటాయి. అదే మాదిరిగా మరొక ప్రాజక్టులో కూడా నీళ్లుంటాయి. కాబట్టి మత్స్యకారులు చెఱువులో చేపలు విడిచే కార్యక్రమం జరుగుతుంది. కానీ అనుకున్నంతగా కార్యక్రమం జరుగడం లేదు, దాని అభివృద్ధికి ఏఏ చర్యలు తీసుకుంటారో మంత్రిగారు తెలియజేయవలసిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, అనంతపురంలో చేపల ఉత్పత్తి కేంద్రాలు 4 ఉన్నాయి. అవి 1)అనంతపురం పట్టణం ప్రాజెక్టు, 2)పెన్నా, అహోబిలం ప్రాజెక్టు 3) మిడ్ పెన్నార్ డామ్ ప్రాజెక్టు 4) వి.టి. ప్రాజెక్టు. మనం ఇప్పుడు 125 లక్షల చేప పిల్లలను లక్ష్యంగా పెట్టుకుంటున్నాము. దానికి సుమారు రూ. 3 లక్షల 16 వేలు మాత్రమే ఖర్చు పెడుతున్నాము. దానిలో వచ్చే దానికి రూ.4 లక్షల 2 వేలకు అమ్మడం జరిగింది. NFDB, RKVY క్రింద అనంతపురం జిల్లాలో విడుదల చేసిన చేప పిల్లల సంఖ్య 84.27 లక్షలు. అదేవిధంగా చెఱువులు 17 ఉన్నాయి. సభ్యులు చెప్పినట్లు అనంతపురంలో నీటి సమస్య ఉంది. భారతదేశంలోనే రెండవ అతి తక్కువ వర్షపాతం జిల్లా అనంతపురం. చేప పిల్లల ఉత్పత్తికి అక్కడ 4 కేంద్రాలు మాత్రమే అనుకూలంగా ఉన్నాయి. మిడ్ పెన్నార్ డామ్ దగ్గర చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఉంది. RKVY, RIDF నిధుల నుంచి అనంతపురం జిల్లాలో పూర్తి స్థాయిలో చేప పిల్లల కేంద్రాలుగా చేయడానికి కృషి చేస్తోంది. గౌరవ సభ్యులు సుధాకర్‌బాబు కొన్ని అంశాలు మా దృష్టికి తెచ్చారు. ఎక్కడ చెరువులో నీళ్లు ఉన్నా ఆ చెరువులను అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా NFDB, RKVY ద్వారా సుమారు పది లక్షల యాభై ఆరు వేల చేప పిల్లలను లక్ష్యంగా తీసుకున్నాము. ఈ సంవత్సరం ఎనిమిది కోట్ల తొంభైలక్షల చేపపిల్లలను విడుదల చేశాము. దానికి గాను సుమారు రూ. 5,95,00,000/-లు ఖర్చు పెట్టాము. గతంలో RKVY కింద తీసుకున్న చేపపిల్లలు రూ.1.40పైసలకిపోతే, ఈ సంవత్సరం 60 పైసలకి తక్కువ టెండరులో పోయింది. అదేవిధంగా NFDB తీసుకున్న చేపపిల్లలు 70 పైసలకిపోతే, ఈ సంవత్సరం 40 పైసలకి పోయింది. ఆ విధంగా మనం ఇప్పటికి రూ. 5,95,00,000/-లు వ్యయంతో చేపపిల్లలను రిజర్వాయర్‌లలో వదులుతున్నాము. ఇంకా ఎక్కడైనా చెరువులు ఉండి, నీళ్లు ఉంటే వాటిలో చేపలను వదలడానికి నిధులు కూడా ఉన్నాయి. టెండరు తక్కువలో పోయింది కాబట్టి వాటికి కేటాయించిన నిధులు ఉన్నాయి. ఎక్కడైనా చెరువులు ఉండి నీళ్లు ఉంటే ఎన్ని లక్షల చేప పిల్లలు కావాలన్నా వారికి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీమతి పమిడి శమంతకమణి : అధ్యక్షా, ఆ జిల్లాలోని ఉద్యోగస్థులు, సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోండి. చాలా వరకు నీళ్లు ఉన్నచోట కూడా చేపల పెంపకం జరుగడంలేదు. ఏదైనా అడిగినా వారి దగ్గర సరైన సమాధానం లేదు. మంత్రిగారేమో నిధులు ఉన్నాయంటారు, అక్కడి వారేమో నిధులు రాలేదంటున్నారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, నీళ్లు ఉండి చేప పిల్లలను వదలకపోతే సంబంధిత అధికారి మీద తప్పకుండా చర్యలు తీసుకుంటాము. ఇంకా ఎక్కడైనా చెరువులు ఉండి సభ్యుల దృష్టికి వస్తే అక్కడ కూడా చేప పిల్లలను వదలడానికి సిద్ధంగా ఉన్నాము.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆర్థిక సహాయం

ప్రశ్న నెం.7946 (40)
శ్రీమతి టి. రత్నాబాయి, శ్రీ బి. చెంగల్ రాయుడు ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పిహెచ్‌సిలు) మండల వారి వివరాలు ?

ఆ) 13వ ఆర్థిక సంఘం ఆర్థిక సహాయంతో ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాలను పెంచడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్):

అ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీమతి టి. రత్నాబాయి : అధ్యక్షా, గిరిజన ప్రాంతాలకు సంబంధించి NRHM గ్రాంట్స్ చాలా దుర్వినియోగం అయ్యాయని నిర్ధారణ అయింది. వాళ్ల మీద చర్యలు తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా? మరీ ముఖ్యంగా మెడికల్ ప్రోటోకాల్ ప్రకారం అక్కడి ట్రైబల్ బాలికలు ఐరన్ లోపంతో చనిపోతున్నారు. సికిల్ సెల్స్ కూడా చాలా ఎక్కువగా ఉంది. ఈ విషయంలో ఒక స్పెషల్ డ్రైవ్ చేసి వాళ్లని ఆదుకోవడానికి మీరేమైనా ఆలోచన చేస్తారా? అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడు : 13వ ఫైనాన్స్ క్రింద యుపిఎ ప్రభుత్వం ఇచ్చిన నిధులతో బిల్డింగులతోపాటు పోస్టులు కూడా ఇచ్చిన మాట వాస్తవము. అలాంటి పరిస్థితులలో ఎన్ని ఆసుపత్రులు పూర్తయ్యాయి. ఎన్ని ఆసుపత్రులలో వైద్యులు పనిచేస్తున్నారు. అద్దె భవనాలలో అయినా సరే ఆసుపత్రులు నడపాలని స్టాఫ్‌ని కూడా మంజూరు చేసి, నిధులు కూడా ఇచ్చారు. My question was, whether Government has proposed to enhance the facilities of these Primary Health Centres with the Financial Assistance of 13th Finance Commission? దాని మీద కొంచెం క్లారిటీ ఇవ్వండి. ఇంకా చాలా ఆసుపత్రులు ప్రైవేటు భవనాలలో నడుపుతున్నారని నా దృష్టికి వచ్చింది, దయచేసి ఈ విషయంపై వివరణ ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ప్రైవేటు ఆసుపత్రులలో మధ్యపానము, ధూమపానము మాన్పించడానికి ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేస్తున్నారు. ట్రైబల్ ప్రాంతాలలో, గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా శాసనమండలిలో సైతం పదేపదే మద్యపానము గుర్తుకు వస్తుంది. శాసనమండలి సభ్యులు సైతం బయటికి వెళ్ళి సిగరెట్లు కాలుస్తున్నారు. ముఖ్యంగా మన సభ్యులు సిగరెట్లు కాల్చినట్లుగా పేపర్లో కూడా వచ్చింది. ఈ మధ్యకాలంలో మద్యపానము, ధూమపానము వల్ల ఎక్కువమందికి క్యాన్సర్, టిబి వస్తుంది. సభ్యులకు సోదరిగా, శ్రేయోభిలాషురాలిగా వారిని ధూమపానం మానమని కోరుతున్నాను. ప్రభుత్వ ఆసుపత్రులలో ఒక ప్రత్యేకమైన వార్డుని ఏర్పాటు చేసి, ఆ పేషెంట్లకు ట్రీట్ మెంటు జరిగేలా చూసే బాధ్యత మంత్రిగారికి ఉంది. ఆ ఏర్పాట్లు చేస్తున్నారో? లేదో తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పీరుకట్ల విశ్వప్రసాద్ : (స్థానిక సంస్థల నియోజక వర్గం – శ్రీకాకుళం) అధ్యక్షా, పిహెచ్‌సిలలో హాస్పిటల్ అడ్వైజరీ కమిటీలు ఉంటాయి, వాటిలో ఎం.ఎల్.ఏ లకు స్థానం కల్పించారు

కాని, ఎం.ఎల్.సిలకు కొన్నిచోట్ల ఇవ్వడం లేదు. ఆ ప్రాంత వాసుల సమస్యలు చెప్పుకోవాలంటే ఆసుపత్రుల అభివృద్ధిలో ఎం.ఎల్.సిలకు కూడా ఆ కమిటీలో స్థానం కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఉ. 11.10

శ్రీ యండపల్లి శ్రీనివాసులురెడ్డిః ప్రాథమిక సౌకర్యాలకు సంబంధించి ఏరియా ఆసుపత్రులు, చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ముఖ్యంగా బిల్డింగ్స్ కొరత ఉంది. 1952లో కట్టిన వైద్యశాలలు ఉదాహరణకు చిత్తూరు జిల్లాలో చిన్న గొట్టుగిరి ఆసుపత్రి చాలామంది రోగులతో ఉంది. ఆ ఆసుపత్రి భవనం పూర్తిగా కురుస్తూ ఉంది. ఆ ఆసుపత్రి పునర్‌నిర్మాణం కోసం ఒక 10 సంవత్సరాల క్రితం ఆర్డర్స్ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఆ ఆసుపత్రి భవన పునర్ నిర్మాణం పనులు జరగలేదు. ఇలాంటి ఆసుపత్రులు దాదాపుగా 18 ఉన్నాయి. ఈ అన్ని ఆసుపత్రులన్నింటిని పునర్‌నిర్మించవలసినదిగా కోరుచున్నాము. డాక్టర్లు కూడా చాలా తక్కువగా ఉంటున్నారు. ఉన్న డాక్టర్లలో కనీసం ఒకరు హెడ్‌క్వాటర్స్‌లలో రాత్రిపూట అక్కడే ఉండే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. కనీసం మందులు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మినిష్టర్ గారు నేను లాస్ట్‌టైమ్ కర్నూలు వెళ్లినప్పుడు కర్నూలు జనరల్ హాస్పిటల్ గురించి ఒక రెప్రజెంటేషన్ ఇచ్చారు. తరువాత మీరు వెళ్లారు, డిప్యూటీ సి.ఎం గారు ఉన్నారు కాబట్టి వారికి కూడా రెప్రజెంట్ చేశారు.

డా. కామినేని శ్రీనివాస్ ః నిధులు 5 కోట్లు ఇచ్చి హస్పిటల్ డెవలప్‌మెంట్‌కు 13 కోట్లు ఉంది. ఇక్కడే పెట్టి sanction చేసుకోమని కలెక్టరుగారికి చెప్పాము. తప్పకుండా కార్డియాలజీ సర్జరీ యూనిట్‌ను ప్రారంభిస్తాము.

ఛైర్మన్ ః కార్డియాలజీకి సంబంధించిన డాక్టర్లు కూడా అక్కడ అందుబాటులో ఉన్నారు.

డా. కామినేని శ్రీనివాస్ ః అందరికి సాధారణంగా ఆరోగ్యం పై శ్రద్ధ ఉంటుంది. అందరు ఇందులో పాల్గోనడం చాలా సంతోషం. ముఖ్యంగా గౌరవ శాసనసభ్యురాలు రత్నాబాయి చెప్పినట్లు విశాఖపట్నంలో ఒక misappropriation జరిగింది. దాని మీద కలెక్టర్‌ను రిపోర్టు అడిగాము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. అలాగే మిగిలిన వాటిలో 13వ ఫైనాన్స్ కమిషన్ లో 81 పి.హెచ్.సి లకు 51 పి.హెచ్.సిలు పూర్తయ్యాయి. 29 ఇంకా పనులు జరుగుతున్నాయి. స్టాఫ్ శాంక్షన్ కు కూడా ఫైనాన్స్‌కు రాశాము. ఇప్పుడు shortage of doctors మాకు డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్‌లో 267 మంది ఉన్నారు. ఇంకొక 188 మంది పిజి లీవ్‌లో వున్నారు. నిన్ననే కాంట్రాక్టులో 120 మందిని తీసుకోవడానికి ఫైనాన్స్ నుండి ఆమోదం వచ్చింది. ఇంకొక 541 పోస్టులకు ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యూకేషన్‌కు ఆమోదం కోసం రాశాము, రాగానే రిక్రూట్‌మెంట్ చేస్తాము. Shortage of doctors and paramedical staff కూడా ఉంది. అలాగే ఏరియా ఆసుపత్రులకు, సి.హెచ్.సి. లకు నాబార్డ్‌లో మొన్ననే 19th, 20th దాంట్లో 340 కోట్లు దాదాపు 43 ఆసుపత్రులకు ఇచ్చాము. ఉన్న ఆసుపత్రులలో ఎక్కడైతే బిల్డింగులు బాగాలేకుండా ఉంటాయో వాటిని బాగు చేసి తరువాత పడకలను పెంచడం

జరుగుతుంది. అలాగే అన్ని జిల్లాలలోని ఆసుపత్రులు మరియు ఏరియా ఆసుపత్రులకు ఒక రకంగా ఆసుపత్రులు అనేసరికి ప్రజలలో ఒక మంచి వాతావరణం కలిగించేలా చేయడానికి ఎన్.టి.ఆర్ వైద్య సేవలో రివాల్వింగ్ ఫండ్ ఉంది. దాంట్లో నుంచి ఒక 44 కోట్లు ఆమోదం ఇచ్చాము. వాటి పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తాము. ఈ 13వ ఫైనాన్స్ కమిషన్‌లో ఒక 26 కోట్లు వచ్చిన నిధిని సి.హెచ్.సిలకు, డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్‌లోగానీ, ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్‌లో 200 ఆల్ట్రాసౌండ్ స్కానర్స్, 200 ఈ.సి.జి. మిషన్స్, 200 సెమీ ఆటో ఎన్‌లైజర్స్, ఒక 70 డిజిటల్ ఎక్సరేస్‌కి APMIDC వాళ్లు టెండర్లు పిలిచారు. త్వరలోనే వాటిని తెప్పించుకొని అన్ని ఆసుపత్రులకు పంపిస్తాము.

శ్రీ బి.చెంగల్ రాయుడుః మిషన్స్‌కు సంబంధించినటువంటి ఆపరేటర్స్ గురించి చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ ః తప్పకుండా టెక్నీషియన్స్ పోస్టుకూడా sanction చేస్తాము.

డా. ఎం. గేయానంద్ ః సార్ మీ ద్వారా మినిస్టర్ గారికి ఒక విజ్ఞప్తి. పీస్‌మీల్‌గా ఇది కుదరదు. వాళ్లు ఒకసారి రివ్యూ పెట్టి శాసనసభ్యులను ఆ సమావేశానికి పిలిచి, హెచ్.ఓ.డిలతో ఒకరోజు మిటింగు పెట్టండి. మీరు డైరెక్షన్ ఇవ్వండి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః అధ్యక్షా, దీనిమీద ఒక చిన్న.....

మిస్టర్ ఛైర్మన్ ః మీటింగు పెడతామన్నారు కదా, అక్కడ చెప్పుకోవచ్చు కదా.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః ప్రకాశం జిల్లాలోని రిమ్స్‌కి మీరు కూడా వెళ్లి ఉన్నారు. ఆ లోపల చాలా దుర్గంధం ఉంది. బిల్డింగ్‌లు కూడా పూర్తికాలేదు. అక్కడి డైరక్టరు డాక్టర్లందరూ కూడా 12 గంటలకు ప్రైవేట్ ప్రాక్టీస్ కొరకు వెళ్లిపోతున్నారని చాలా బాధ పడుతున్నారు. తరువాత పెసెంట్‌ని చూసేవారు ఏవ్వరూ ఉండటం లేదు.

డా. కామినేని శ్రీనివాస్ ః ఈ అసెంబ్లీ సమావేశం అయిపోయేలోపు మధ్యాహ్న సమయంలో ఒక సమావేశం ఏర్పాటు చేసుకుందాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః (శాసనసభ నియోజక వర్గం) జిల్లాలోని ఆసుపత్రులలో వెంటిలేటర్స్ చాలా తక్కువగా ఉన్నాయి. వాటిని పెంచాల్సిన ఆవశ్యకతవుంది. అదే విధంగా ఈ మధ్య కాలంలో అనేకమైనటువంటి రీనల్/కిడ్నీ సమస్యలు కూడా వస్తున్నట్లు పత్రికలలో చూస్తున్నాము. దానికి సంబంధించి కూడా డయాలసిస్‌కు సంబంధించి కూడా జిల్లా ఆసుపత్రులలో ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకోవాలి. Ventilators and Dialysis machines are required immediately. I request the Hon'ble Minister through you to implement the same.

డా. కామినేని శ్రీనివాస్ ః అడ్వైజరీ కమిటీ Primary Health Centers కి సి.హెచ్.సి., ఏరియా అసుపత్రులకు, జిల్లా ఆసుపత్రులకి కూడా త్వరలో కొత్త గైడ్‌లైన్స్ ఇస్తున్నాము ఎవరెవరూ అడ్వైజరీ కమిటిలో ఉండాలనీ. ఎందుకంటే రెగ్యూలర్‌గా జరగడం లేదు. కొంత పబ్లిక్ పార్టిసిపేషన్ తక్కువగా ఉన్నది. రెగ్యూలర్‌గా ఉండి త్వరలోనే గైడ్‌లైన్స్ పెట్టి కమిటీలను అనౌన్స్ చేస్తాము.

అలాగే సోదరి రాజకుమారి గారు చెప్పినది చూస్తే  మంచి విషయాల గురించి చర్చిస్తుంటే అవి ఏమి పేపరులో రావడం లేదు. ఒక సిగరేటు తాగుతుంటే అది వేయడం ఏమిటి? మీడియాకు మన మీద ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ఇక్కడ చాలా చర్చలు జరుగుతున్నాయి  వాటి గురించి ప్రచురించండి దయచేసి  మీడియా వాళ్లకు ఛైర్మన్ ద్వారా రిక్వేస్ట్ చేస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః వార్డు గురించి చెప్పండి.

డా. కామినేని శ్రీనివాస్ ః సోదరి  వార్డు గురించి అడిగారు . నిజంగానే అన్నీ ఉండాలి, చాలా ఉండాలి కానీ ప్రభుత్వం దగ్గర ఉంది ఏమిటి అనేది ప్రయారిటీలో డీ అడిక్షన్ సెంటర్స్ ఉండాలి. కానీ ప్రభుత్వం పెట్టలేదు. అలాగే వెంటిలేటర్స్ ఉంటున్నాయి. వెంటిలేటర్ ఉంటే అక్కడ anesthetist లేకపోతే వెంటిలేటర్స్ని handle చేయలేరు. డయలసిస్ మిషన్కి నెఫ్రాలజిస్ట్ ఉండాలి.  చాలా చోట్ల మిషన్లను కొని ఖాళీగా ఉంచడం జరిగింది.  అంటే టెక్నీషియన్స్తో ఒక వంద డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతవుంది.  ఎందుకంటే wait list చాలా ఎక్కువగా ఉంది. కొంత గవర్నమెంటు ఆసుపత్రులలో బాగా జరుగుతుంది అంటే ఈ డయాలసిస్ ఉన్న చోట బాగా జరగుతుంది. రెండవది ప్రసూతి ఆసుపత్రిలో కూడా ఎక్కువగా pregnant women డెలివరి అవుతున్నారు. ఎందుకంటే ప్రయివేట్ ఆసుపత్రులలో అయ్యే ఖర్చును భరించలేక ఎక్కువ మంది అక్కడ డెలివరి అవుతున్నారు.

ఉ. 11.20

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, ఎందుచేతనంటే ఈ డయాలసిస్, వెంటిలేటర్స్ ఖర్చుతో కూడుకున్నవి.  Poor people cannot afford it. That is why I am requesting the Hon'ble Minister to implement it.

డా. కె. శ్రీనివాస్ ః  అధ్యక్షా, ఒంగోలు రిమ్స్ ఆసుపత్రి డైరెక్టరుగారితో నేను తరచు మాట్లాడుతున్నాను.  ఈ ఆసుపత్రుల యొక్క ముఖ్య సమస్యలు ఏమిటంటే, మనం రోజా చట్టంలో తీసుకువచ్చిన విధానంలో వారందరూ రెగ్యులర్ ఉద్యోగస్తులు కాదు.  అక్కడ ఉన్న డైరెక్టరు కూడా మంచి వ్యక్తి.  ఆయన ఎప్పుడో రిటైర్ అయిపోయారు.  అదే తరహాలో శ్రీకాకుళంలో కూడా జరుగుతోంది.  అందుకనే ప్రభుత్వం కూడా కొంత ఇబ్బందులలో ఉంటోంది. వీటికి కొన్ని రిఫార్మ్స్ తీసుకువచ్చి, మెయిన్ స్కీంలోకి తీసుకురాకుండా, ఆసుపత్రులలోనే మనం క్యాటగరైజ్ చేయాలి.  పేషెంట్ టర్నోవర్ని బట్టి క్యాటగరైజేషన్ చేయడం కాదు.  కొన్ని ఆసుపత్రులలో రాజీవ్గాంధీ ఇన్స్టిట్యూట్స్ అని పెట్టుకుని వాటికి వేరే రిక్రూట్మెంటు, వాళ్ల ఇక్క డకు రాలేరని, వీళ్ళు అక్కడకు వెళ్ళలేరని ఇవన్నీ చాలా ఇబ్బందులతో కూడుకుని ఉంటాయి. కాబట్టి, వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటాము.  అంతేగాకుండా, మెడికల్ కౌన్సిల్స్ కూడా ఉన్నాయి.

శ్రీ జూపూడి ప్రభాకర రావు ః (మైకు లేకుండా)  రెగ్యులర్ ఎంప్లాయీస్ కానంత మాత్రాన వారు ఆసుపత్రులలో ఆఫీసు పని వేళలలో ఉండకూడదనే నియమం ఏమీ లేదు కదా?

డా. కె. శ్రీనివాసరావు : వారందరూ తప్పకుండా ఉండాలి. నేను అక్కడ బయోమెట్రిక్‌ని ప్రారంభించమని చెప్పాను. నేను మీకు ఇంతకు ముందే చెప్పాను, ఇదే సమస్య అని. మనం తప్పకుండా తగిన చర్యలు తీసుకోవాలి. డాక్టర్లు లేరని మనమే అంటున్నాం. ఇది చాలా ఇబ్బందిగా ఉంది. అన్ని ఆసుపత్రులలోను బయోమెట్రిక్ విధానాన్ని ప్రారంభిస్తాము. ఈ విషయం చాలా సార్లు రిపీటెడ్‌గా చెప్పాము, రిక్వెస్టు కూడా చేశాము. అది అవడం లేదు కాబట్టి, బయోమెట్రిక్ విధానాన్ని పెట్టి, అందరూ 9 నుంచి 4 వరకూ ఆసుపత్రులలో ఉండేటట్లుగా ఇన్‌సిస్ట్ చేస్తున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : చాలా ఓపికగా జవాబులు చెప్పారు. డాక్టర్ పోర్ట్‌ఫోలియోలో ఒక డాక్టర్ హెల్త్ అండ్ మెడికల్‌ని హ్యాండిల్ చేయడం ఎంతో ఉపయోగకరం. ఇది అందరికీ తెలిసింది. You have carried the House with you. The House unanimously appreciating and complimenting.

(సభ్యులు చప్పట్లు కొట్టారు.)

Now, I will take up Item No.II

All the papers listed in the Agenda are deemed to have been laid on the Table of the House.

(3) **PAPERS LAID ON THE TABLE OF THE HOUSE:**

A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2012-13, as required under Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

Now, the House is adjourned Tea Break for 15 Minutes.

(Then, the House adjourned at 11.22 a.m.)

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 12.15 P.M.**
**(THE HON'BLE CHAIRMAN IN THE CHAIR)**

* * *

(4) **2015-16 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ వ్యయ పట్టిక సమర్పణః**

MR.CHAIRMAN: Now, presentation of the Annual Financial Statement (Budget) for 2015-16 by Dr. P.Narayana Garu, Minister for Municipal Administration and Urban Development.

(అనంతరం, గౌరవ అధ్యక్షుల వారి అనుమతితో మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ పి. నారాయణ గారు, ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారి తరఫున 2015-2016 సంవత్సరానికి సంబంధించిన వార్షిక ఆదాయ-వ్యయ పట్టికను సభకు సమర్పించారు.)

MR.CHAIRMAN: Okay, tomorrow, there will be presentation of Agricultural Budget.

SRI.C.RAMACHANDRAIAH: Sir, you should complement us for hearing with a lot of patience. We are equally entitled to get this complement from you for hearing with much enthusiasm and patience.

MR.CHAIRMAN: I appreciate all the Members. All the Members have also extended good co-operation.

Now, the House is adjourned to meet again on Friday, the 13th March, 2015 at 10.00 a.m.

(Then the House, adjourned at 02.17 p.m.)

* * *